కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనపర్చిన విద్యార్థులు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 23: కొత్తగూడెంలో జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత, ఎంజేపీటీ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. బంగారు, వెండి పతకాలను సాధించినట్లు మణుగూరుకు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ కాశిమల్ల పద్మ తెలిపారు. తొర్లుకుంట మునేశ్వర్ బంగారు పతకం, వాంకుడోత్ దీక్షిత బంగారు పతకం, వంకాయల వర్షిత వెండి పతకం సాధించారు. వీరిని కరాటే జనరల్ సెక్రటరీ ఇందిరాల శ్రీధర్, ప్రెసిడెంట్ వాసు, ప్రణీత్, రాధిక అభినందించారు.

జ్ఞానదాసును పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 23: మణుగూరు సొసైటీ ముఖ్య కార్యదర్శి తడకమల్ల జ్ఞానదాసు తల్లి లక్ష్మీ కాంతమ్మ దశదిన కర్మ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు దొండేటి రాంమోహన్‌రావు, పిన్నమనేని మాధవి, గుండగాని నాగేశ్వరరావు, గుమ్మల రాంబాబు, కుర్రం సతీష్, జానకమ్మ, బీఆర్ఎస్ నాయకులు అక్కి నరసింహారావు, పాకాల రమాదేవి, చంద్రకల, అరుణ, నిరోష, వడ్లూరి రాంబాబు, పదం శ్రీను, జక్కం రంజిత్ కుమార్, సాంబ, వంగూరు శ్రీనివాసరావు, పాలవది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనీ ఆపరేటర్ల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలి

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 23: సైనికుల వలె పని చేసే యువ ట్రైనీ ఆపరేటర్లకు మేలు చేసే అంశంలో యాజమాన్యం చొరవ చూపాలని కోరుతూ ఏరియా ఎస్‌వోటు జీఎం శ్యాంసుందర్‌కు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందించారు. కార్మిక సంక్షేమానికి, ప్రయోజనాలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చే యాజమాన్యం కంపెనీ ప్రగతి కోసం కష్టించి పనిచేయడానికి ముందుకు వచ్చిన యువ ఆపరేటర్లను మరింత ప్రోత్సహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్‌కుమార్, మస్తాన్, ముకేష్, శ్రీను, పద్దం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

భోగ్ భండారో ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 23: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. ఆదివారం మండల పరిధిలోని మసివాగు గ్రామ పంచాయతీ ధర్మారం తండాలో నిర్వహించిన భోగ్ భండారో కార్యక్రమాని ఆయన హాజరై పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సేవాలాల్ సేన నాయకులు, బంజారా గిరిజనులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

పినపాక, ఫిబ్రవరి 23: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని సీతంపేట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుమ్మల బాబుకు చెందిన పూరింటికి మధ్యాహ్నం నిప్పంటుకుంది. ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న వారు భయంతో బయటికి పరుగులు తీశారు. అప్రమత్తమైన చుట్టుపక్కల వారు ఇంట్లో ఉన్న సామాన్లను బయటికి తీసుకొచ్చారు. ఫైరింజన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ అధికారులు వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇంట్లో కొన్ని సామన్లు ధ్వంసమయ్యాయి. కొంత ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, ASHRAFUNNISA BEGUM (OLD NAME) R/O. H NO 2-4-126/1, AAM BAZAR, YELLANDU, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA-507123, changed my name as SHABANA (NEW NAME) W/O. MOHAMMAD YOUSUFUDDIN AHMED.

KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అశ్వారావుపేట, ఫిబ్రవరి 23: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. మండలంలోని నారాయణపురం వాగు నుంచి ట్రాక్టర్ ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను బచ్చువారిగూడెం తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై రామ్మూర్తి తనిఖీలు నిర్వహించారు. ఇసుక రవాణాకు అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమాని చంద్రశేఖర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

భద్రాచలంలో 19 కేజీల గంజాయి స్వాధీనం

నలుగురు వ్యక్తులు అరెస్టు.. బైకులు, మొబైళ్లు స్వాధీనం

గంజాయి నిందితులతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

భద్రాచలం, ఫిబ్రవరి 23: భద్రాచలం వద్ద ఆదివారం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 19.56 కేజీలో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల కథనం ప్రకారం.. ఖమ్మానికి చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు భద్రాచలం ఆర్టీవో చెక్‌పోస్టు వద్ద ఆదివారం రూట్‌వాచ్, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులు రెండు బైకులపై అనుమానాస్పదంగా కన్పించారు. వారిని తనిఖీ చేయగా.. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు ఎండు గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. నిందితుల్లో మిర్యాలగూడకు చెందిన వరికుప్పల తరుణ్, షేక్ రియాజ్, ఏపీ చిలకలూరిపేటకు చెందిన కొడవత్ బాల స్వామి, బానావత్ జస్వంత్‌నాయక్ ఉన్నారు. వీరి నుంచి రూ.21 లక్షల విలువైన ఎండు గంజాయిని, రెండు బైకులను, రెండు మొబైళ్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం నిందితులను, పట్టుబడిన సామగ్రిని భద్రాచలం ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ రమేశ్, హెచ్‌సీ కరీం, ఈసీలు సుధీర్, వెంకట్,విజయ్, హనుమత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

అశ్వాపురం, జనవరి 20: మండలంలో పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోమవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రామచంద్రాపురం గ్రామానికి చెందిన మద్ది శంకరయ్య సంస్మరణ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అదే గ్రామంలో ఇటీవల తాటిచెట్టుపై నుంచి కిందపడి రెండు కాళ్లు విరిగిన కొండా వీరయ్యను, గుండెపోటుతో మరణించిన మల్లెలమడుగు పంచాయతీ ఎస్టీకాలనీ వాసి కుంజా శ్రీను కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకులు జినక ప్రభాకర్‌ను రేగా పరామర్శించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, కందుల కృష్ణార్జునరావు, వీరారెడ్డి, గుంపెన శ్రీను, మేడవరపు సుధీర్, పాపారావు, గద్దల రామకృష్ణ, టేకుల సురేష్‌రెడ్డి, మిట్టకంటి సురేందర్, వల్లపు కృష్ణ, మామిడి శ్రీను, డేరంగుల శేఖర్, శివారపు డాక్టర్‌బాబు, హుస్సేన్, పున్నారావు, శేఖర్, నరేష్ పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్

మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్


పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, ఎమ్మెల్సీ రవీందర్

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 23: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మసివాగు పంచాయతీ ధర్మారం తండాలో ఏర్పాటు చేసిన సేవాలాల్ మహరాజ్ జయంతి ముగింపు వేడుకలకు ఆమె ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉత్తమమైన బోధనల ద్వారా బంజారాల ఆరాధ్య దైవమయ్యారన్నారు. అనంతరం భోగ్ భండారో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దండిగాల రాజేందర్, నాయకులు ఖమ్మంపాటి రేణుక, రమేష్, రాందాస్, బాబులాల్, రాజు, సక్రు, శంకర్, వీరన్న, ఎంటెక్ మహేందర్, మునిగంటి శివ, రాజేష్, హరికృష్ణ, హరిప్రసాద్, లలిత్‌కుమార్ పాల్గొన్నారు.

శివసాయికి నివాళి

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 23: పట్టణంలోని బీఆర్ఎస్ నాయకుడు డేరంగుల పోశం కుమారుడు శివ సాయి ఇటీవల మృతిచెందాడు. ఆదివారం జరిగిన దశదిన కర్మకు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ హాజరై సాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దండిగాల రాజేందర్, నాయకులు ఖమ్మంపాటి రేణుక, జేకే శ్రీను, రంగనాథ్, మునిగంటి శివ, ఎంటెక్ మహేందర్, కాసాని హరిప్రసాద్, గిన్నారపు రాజేష్, హరికృష్ణ, లలిత్‌కుమార్‌పాసి, గడ్డి శ్రీను, రమేష్, రఘువీరారెడ్డి, నారాయణమ్మ, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, నాగేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మనువాద బీజేపీ విధానాలను తిప్పికొట్టాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 23 : మనువాద బీజేపీ విధానాలను తిప్పికొట్టేందుకు దళితులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం మండలంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కేవీపీఎస్ పాలేరు డివిజన్ మహాసభ జరిగింది. తొలుత బైపాస్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే లక్ష్యాలతో కేవీపీఎస్ ఏర్పాటు జరిగిందన్నారు. కేవీపీఎస్ జిల్లా నాయకుడు బండి రమేష్ మాట్లాడుతూ మనుషులంత సమానమేనని, వివక్ష లేకుండా సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. నీలిజెండాలు, కమ్యూనిష్టులు, అంబేద్కరిస్టులు ఏకమై మతోన్మాద బీజేపీని అడ్డుకోవాలన్నారు. అనంతరం 25మందితో కూడిన పాలేరు కేవీపీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు నందిపాటి మనోహర్, మాచర్ల భారతి, రమణ, పద్మ, షేక్ బషీరుద్దీన్, ప్రసాద్, సాగర్ పాల్గొన్నారు.

పంటలు తడిసిన రైతులను ఆదుకోవాలి

పంటచేలో మాట్లాడుతున్న నాయకులు

టేకులపల్లి, ఫిబ్రవరి 23: రెండు రోజులుగా కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న, మిర్చి పంటలకు తీవ్ర నష్టం కలిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతుకూలీ సంఘం డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో అకాల వర్షంతో మొక్కజొన్న నేలకు పడిపోగా కల్లంలో ఉన్న మిర్చి తడిసిపోయింది. ఏఐకేఎంఎస్ నాయకులు పంట పొలాలను సందర్శించారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎట్టి నర్సింహారావు, భూక్యా హర్జ్య, భూక్యా నర్సింగ్, పాల్త్య కిషన్, రమేష్, కాంతారావు, శ్రీను, లింగ, బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద పథకం నిధులతో పర్ణశాల సుందరీకరణ

పర్ణశాలను సుందరీకరణ చేస్తున్న దృశ్యం

పర్ణశాల, ఫిబ్రవరి 23: పర్ణశాల పుణ్యక్షేత్ర అభివృద్ధికి ప్రసాద పథకం కింద సుమారు ఐదు కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధుల్లో భాగంగా పర్ణశాలలో రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో పర్ణశాల ఆలయ సుందరీకరణ పనులు చేపట్టారు. సుమారు మూడు కోట్ల 50 లక్షలతో యాత్రికులకు మోడల్ టూరిజం భవనాన్ని నిర్మాణం చేపట్టారు. నారచీరెల ప్రాంతం వద్ద సీతవాగుపై పుట్ బ్రిడ్జి, మూత్రశాలలు నిర్మాణం చేపట్టారు. ఆలయంలో నూతన క్యూలైన్లు, ఫ్లోరింగ్ పనులు చేపడుతున్నారు. ప్రసాద పథకం ప్రారంభమైన అభివృద్ధి పనులు రాబోయే నవమి ఏప్రిల్ 6 లోపు పూర్తి చేయాలని, పర్ణశాల ఆలయాన్ని మరింత సుందరీకరంగా తీర్చిదిద్దాలని ప్రణాళికలు సిద్దం చేసినట్లు ఆలయ ఇన్‌చార్జి అధికారి అనీల్ కుమార్ తెలిపారు.

హామీలను అమలు చేయాలి

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 23: మోడల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల్లో సిబ్బందికి ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీని ప్రభుత్వం అమలు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. నగరంలోని యూటీఎఫ్ భవన్‌లో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాకపోవడంతో విశ్రాంత ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, ఫిబ్రవరి 23: భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి సమస్యలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేయాలని కోరారు. గిరిజన దర్బార్‌కు యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

నేడు 'ప్రజావాణి'

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23: కలెక్టరేట్‌లో సోమవారం 'ప్రజావాణి' ఉంటుందని, ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు రాతపూర్వక అర్జీలను ఇవ్వవచ్చని పేర్కొన్నారు.

రేపు జాబ్ మేళా

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 23: నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 25న జాబ్ మేళా ఉంటుందని ప్రిన్సిపాల్ జాకీరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని 'మ్యాజిక్ ఇండియా ఫౌండేషన్' నిర్వహిస్తుందని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించవచ్చని సూచించారు.

రేషన్ బియ్యం సకాలంలో అందించాలి

రఘునాథపాలెం, ఫిబ్రవరి 23: రేషన్ సరుకులను వినియోగదారులకు ప్రతి నెలా సకాలంలో అందించాలని డీలర్లను ఖమ్మం అర్బన్ సివిల్ సప్లై డీటీ ఎం.వెంకటేశ్వర్లు కోరారు. బోనకల్ క్రాస్ రోడ్డులోని ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులకు డీలర్లు ఉదయం, సాయత్రం అందుబాటులో ఉండాలన్నారు. ఆయనను ఖమ్మం నగర రేషన్ డీలర్ల సంఘం బాద్యులు సన్మానించారు. రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు వాకదాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఉమారాణి, జిల్లా గౌరవాధ్యక్షుడు మోటమర్రి చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, ఫిబ్రవరి 23: భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున అర్చకులు మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన చేపట్టారు. స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు నిర్వహించారు. అనంతరం కల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

కరాటే పోటీలను ప్రారంభించిన కలెక్టర్

కరాటే పోటీలను పరిశీలిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 23: రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలను కొత్తగూడెంలోని ఎంపవర్‌మెంట్ హాల్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ప్రారంభించారు. పోటీలను పరిశీలించారు. మొత్తం 360 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సబ్ జూనియర్ బాయ్స్ బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్‌గా శివాజీ గెలుపొందాడు. జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, నిర్వాహకుడు ఇంద్రాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేస్తున్న మణెమ్మ

భద్రాచలం, ఫిబ్రవరి 23: విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాలను మెరుగు పర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఐటీడీఏ డీడీ మణెమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏజీహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆదివారం ఆమె తనిఖీలు నిర్వహించి విద్యార్థినులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని, పదో తరగతి తర్వాత ఈ పరీక్షలు జేఈఈ, నీట్, ఎంసెట్ తదితర పరీక్షలకు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. అనంతరం వసతులపై ఏటీడీవో చంద్రమోహన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సుభద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాల్వంచ బస్టాండులో కిక్కిరిసిన ప్రయాణికులు

బస్టాండ్ వద్ద ప్రయాణికులు

పాల్వంచ, ఫిబ్రవరి 23: ప్రయాణికులతో పాల్వంచ బస్టాండ్ ఆదివారం కిక్కిరిసింది. బస్సుల కోసం ప్రయాణికులు గంటలతరబడి వేచి ఉండాల్సి వస్తున్నది. ఒకవైపు పెళ్లిళ్ల సీజన్ కావడంతో పాటు ఆదివారం రోజవడంతో ప్రయాణికులు కిక్కిరిశారు. బస్సుల కోసం గంటలతరబడి ఎదురు చూశారు. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు బస్సులను కేటాయించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

స్నేహితుడి యాదిలో ఇష్టబంతి

పూజలు చేస్తున్న భక్తులు

రామవరం, ఫిబ్రవరి 23: కన్నవాళ్లు చనిపోతేనే.. దశ దిన కర్మల ఖర్చును వంతులు వేసుకునే వారున్న రోజులివి. కానీ, ఓ వ్యక్తి.. తన ఆప్త మిత్రుడి పేరిట ఇష్టబంతి ఏర్పాటు చేసి మిత్రానుబంధాన్ని చాటుకున్నాడు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీకి చెందిన చింతమల్ల రవి పుష్పరాజ్(54) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఇదే ప్రాంతానికి చెందిన సింగరేణి మాజీ కార్మికుడు గుండు మల్లేష్‌కు పుష్పరాజ్ ఆప్త మిత్రుడు. గతంలో, క్యాన్సర్‌తో బాధపడుతున్న గుండు మల్లేష్‌కు పుష్పరాజ్ అన్ని రకాలుగా అండగా నిలిచాడు. ఆత్మబంధువుగా మెలిగాడు. అందుకే, ఆ మిత్రుడు పుష్పరాజ్ పేరిట ఆదివారం ఇష్టబంతి ఏర్పాటు చేశారు.

కోడిపందెంరాయుళ్ల అరెస్టు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 23 : కోడి పందేలాడుతున్న ఆరుగురు వ్యక్తులను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్‌కు చెందిన నలమాస వెంకటేష్, మంచినీల రాజేష్, కురవికి చెందిన వాంగుడోత్ గణేష్, అశోక్‌నగర్‌కు చెందిన ప్రతీప్, మల్లంపల్లికి చెందిన గుగులోత్ రాజు, తిరుమలాయపాలేనికి చెందిన చీమ శంఖర్ తిరుమలాయపాలెం గ్రామ శివారులోని ఓ మామిడితోటలో కోడిపందేలు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, తిరుమలాయపాలెం ఎస్ఐ జగదీష్ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. వారి వద్ద నుంచి రూ.1020 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, పందెం కోడిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు. మరో వ్యక్తి ఇటుకబట్టీల వ్యాపారి నాగరాజు మరో కోడిని తీసుకొని పరారైనట్లు సమాచారం.

సాహిత్యంతో సమాజ వికాసం

ఖమ్మం, ఫిబ్రవరి 23: సమాజ వికాసానికి సాహిత్యం దోహదపడుతుందని 'ఉదయ సాహితి' (సాహిత్య వికాస వేదిక) రాష్ట్ర గౌరవాధ్యక్షుడు దాస్యం సేనాధిపతి అన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం 'ఉదయ సాహితి' రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది. సేనాధిపతి మాట్లాడుతూ.. సమాజ మార్పును కోరుతూ రచనలు రావాలన్నారు. ఇందుకు 'ఉదయ సాహితి' వేదికగా నిలుస్తున్నదని అన్నారు. నగునూరి రాజన్న రచించిన 'వెలుగు పూలు (హైకూలు)' పుస్తకాన్ని, యుర్రాబత్తిన మునీంద్ర రాసిన 'కలల కావడి' కవితా సంపుటిని ఆవిష్కరించారు. దాస్యం లక్ష్మయ్య , కవి భోగోజు ఉపేందర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురిమళ్ల సునంద పాల్గొన్నారు.